Pranav Journal of Fine Arts
(A Peer Reviewed Quarterly Online Journal)
ISSN:2582-9513

# Anjaneya Kritimanimala

V. Sateesh M.A.(Music).,

Guest Faculty,

Sri Padmavati Mahila University, Tirupati.

E-mail : vemurusateeshvemuru@gmail.com

## *Abstract*

*Garimella Balakrishnaprasad - a renowned vocalist with melodic voice and one of the best composers (vaggeyakara) belongs to Andhra region. He has also made a valuable contribution to the classical music through his original kriti-s and other annamacharya compositions set in traditional pattern. There are over 500 Kriti-s, Varnam-s, Tillana-s etc., to his credit. It is remarkable that he has composed 21 kritis on Sri Anjaneya swamy in 21 days. He had been composing songs till very recently. His compositions are stands apart for its elegance, technical perfection and diction.*

*Key words: Anjaneya,Vaggeyakara, Sankirtana, Kritis.*

## ఆంజనేయ కృతిమణిమాల

### పరిచయం

సామవేద జనితమైన సంగీతశాస్త్రం లక్ష్య లక్షణ సమన్వితమై రంజింపజేస్తోంది. తమ సుసంపన్నమైన సంగీత రచనల ద్వారా అన్నమయ్య, రామదాసు, త్యాగరాజాది వాగ్గేయకారులు కైవల్య సిద్ధిని పొందారు. ఆధునిక కాలంలో కూడా అనేక మంది వాగ్గేయకారులు తమదైన శైలిలో రచనలు చేస్తూ సంగీత శాస్త్ర ప్రామాణికతను చాటిచెబుతున్నారు. ఆయా క్షేత్రాలను దర్శించినప్పుడు వాగ్గేయకారులు పొందే అనుభూతి, భక్తిభావనల నుంచే రచనల ఆవిష్కరణ జరుగుతుంటుంది. క్షేత్ర సందర్శన కృతులు, ఇష్టదేవతా కృతులు, ఏక దేవతారాధన, సముదాయ/ గుచ్ఛకృతులు వంటి వర్గీకరణల ద్వారా ఈ రచనలు బహుళ ప్రచారాన్ని పొందాయి. సంగీత త్రిమూర్తుల్లో త్యాగయ్య, ముత్తుస్వామి దీక్షితులు గుచ్ఛకృతులు రచించడంలో ప్రత్యేక శైలిని అవలంభించారు. క్షేత్రాలను, నవగ్రహాది దేవతలను, ప్రధాన వస్తువుగా తీసుకుని శ్రీరంగం పంచ

Pranav Journal of Fine Arts
(A Peer Reviewed Quarterly Online Journal)
ISSN:2582-9513

రత్నాలు, లాల్‌గుడి పంచరత్నాలు, తిరువారూర్ పంచరత్నాలు, కమలాంబ నవావరణాలు, నవగ్రహకృతులు, పంచ భూత లింగ కృతులను రచించి నూతన ఆవిష్కరణలకు ఆద్యులయ్యారు. తరువాతి తరాలవారు అదే బాటలో ఏకదేవతారాధన కృతులు, సముదాయ కృతులను రచిస్తూ వారి భావనలను వ్యాప్తిలోకి తీసుకువస్తున్నారు. అలాంటి వారిలో ఆధునిక వాగ్గేయకారులైన గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ ఒకరు. తిరుమల తిరుపతి దేవస్థానములు అన్నమాచార్య ప్రాజెక్టులో నిలయ విద్వాంసులుగా సుదీర్ఘకాలం పనిచేయడంతో పాటు వేలాది అన్నమాచార్య సంకీర్తనలను పండిత పామర జనరంజకంగా స్వరపరచి బహుళ ప్రచారంలోకి తీసుకువచ్చారు. ప్రపంచవ్యాప్తంగా వున్న సంగీతాభిమానులందరూ అన్నమయ్య పదాలు పాడుకునేలా సరళమైన బాణీలను సమకూర్చి మేటి స్వరకర్తగా పేరుగడించారు. గాయకునిగా మాత్రమే కాక ఐదు వందలకు పైగా సంగీత రచనలు చేసి ఆధునిక వాగ్గేయకారుల్లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. శతకృతి రత్నమాలిక, ఆంజనేయ కృతి మణిమాల, నవగ్రహాది కృతి మణిమాల, గణేశ కృతి మణిమాలలు ఆయనకు ఎంతో పేరు తెచ్చిపెట్టాయి. వాటిలో ఆంజనేయకృతి మణిమాల ఏక దేవతారాధన గుచ్ఛ కృతులుగా సంగీత సాహిత్య విలువలతో అలరారుతున్నాయి. ప్రస్తుతం ఆయన టిటిడి ఆస్థాన విద్వాంసునిగా విశేష సేవలందిస్తున్నారు.

**జీవిత విశేషాలు**

ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో 09-11-1948వ తేదీన కృష్ణవేణి, నరసింహారావు దంపతులకు జన్మించారు. తండ్రి గరిమెళ్ల నరసింహారావు గాత్ర, వీణ, వయొలిన్, మృదంగ వాద్యాల లో సిద్ధహస్తులు. సుమారు వంద కీర్తనలు, కొన్ని జావళీలు, వర్ణాలు రచించిన వాగ్గేయకారులు. తల్లి కృష్ణవేణి వయొలిన్ విద్వాంసురాలు. పినతల్లి జానకి ప్రఖ్యాత చలనచిత్ర నేపథ్యగాయని. సంగీత కుటుంబంలో పుట్టడంతో చిన్నతనం నుంచి సంగీతం అలవోకగా అబ్బింది.

**గురువులు**

తల్లిదండ్రులే ప్రథమ గురువులు, ప్రముఖ విద్వాంసులు ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ, సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తి, ప్రొఫెసర్ డి. పశుపతి, సంధ్యావందనం శ్రీనివాసరావు, ఎస్. ఆర్. జానకి రామన్.

**సంగీత సేవ**

1976లో అన్నమాచార్య ప్రాజెక్టులో స్కాలర్‌షిప్ విద్యార్థిగా చేరి నేదునూరి వద్ద అన్నమాచార్య సంకీర్తనలు నేర్చుకుని 1978లో ప్రాజెక్టు నిలయవిద్వాంసులుగా సంగీత ప్రస్థానాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయిలో 5000వేలకు పైగా కచేరీలు నిర్వహించి అన్నమాచార్య సంకీర్తనలను విశ్వవ్యాప్తంగా ప్రచారంలోకి తీసుకువచ్చారు. కేవలం అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించడమే కాక వందల సంఖ్యలో గణేశ, శివ,శక్తి, షణ్ముఖ, విష్ణు, ఆంజనేయ, సుదర్శనాది దేవతలపై శాస్త్రీయ బాణీలో కృతులు రచించారు. సుందరరంజని, వాణీప్రియ రాగాలను సృష్టించారు. ఆయన స్వరపరచి ఆలపించిన వెయ్యికి పైగా అన్నమాచార్య సంకీర్తనలను ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది నేర్చుకుని ఆయన ఏకలవ్యశిష్యులుగా కొనసాగుతున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టులో ఎంతో మందికి సంకీర్తనలపై శిక్షణ ఇచ్చారు. ప్రతి సంకీర్తనను స్వరబద్ధం చేసి పుస్తకాలు, ఆడియో, వీడియోల రూపంలో అందరికీ అందుబాటులో కి తీసుకువస్తున్నారు.

**అవార్డులు, పదవులు**

ప్రతిష్టాత్మకమైన కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు, కంచికామకోటి పీఠం, తిరుమల తిరుపతి దేవస్థానము ఆస్థాన విద్వాంసునిగా సేవలందిస్తున్నారు.

**బిరుదులు**

అన్నమయ్య నాదజ్యోతి, గానకళా విశారద, హరికీర్తనాచార్య, అన్నమాచార్య సంకీర్తనా మహతి, అన్నమయ్య నాద సుధా సామ్రాట్

**రచనా నేపథ్యం - విశేషాలు**

అన్నమాచార్య సంకీర్తనలకు విశేష ప్రాచుర్యం రావడంతో అన్నమాచార్య ప్రాజెక్టు తరఫున గ్రామ గ్రామాన తిరుగుతూ రోజుల తరబడి పాటు కచేరీలు నిర్వహించడంతో 1990లో బాలకృష్ణప్రసాద్ గారి గొంతు తీవ్రంగా దెబ్బతింది. డాక్టర్లు కూడా చికిత్స చేయలేని స్థితిలో తిరుపతి భవానీనగర్‌లో వెలసిన ఆంజనేయస్వామి వారిని వేడుకున్నారు. రోజుకొక్క కృతి చొప్పున 21 రోజుల్లో 21 కృతులను 'ఆంజనేయ కృతి మణిమాల'గా స్వామి వారికి సమర్పించి స్వస్థత పొందారు.1995లో నొటేషన్ (స్వరలిపి) సహితంగా తిరుమల తిరుపతి దేవస్థానముల వారి ఆర్థిక సహాయంతో ప్రచురించడం ద్వారా టిటిడి వారు తమ

సంస్థలో బాలకృష్ణప్రసాద్‌గారి ప్రతిభను మరో కోణంలో ఆవిష్కరించగలిగారు. సంగీత ప్రపంచానికి ప్రత్యేకత కలిగిన చక్కని కృతులను బహూకరించినట్లయింది. ఈ పుస్తకంలోని మొత్తం 21 కృతులను ఆయనే స్వయంగా గానం చేసి రెండు ఆడియో క్యాసెట్లుగా విడుదల చేశారు. బాలకృష్ణ ప్రసాద్‌ను ఆధునిక వాగ్గేయకారునిగా ప్రశంసిస్తూ పద్మవిభూషణ్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ చెప్పిన ముందుమాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దానికితోడుగా బాలకృష్ణప్రసాద్ కల్పించిన 'సుందరరంజని' రాగంలో చేసిన కృతిని రాగాలాపన, కల్పన స్వర సహితంగా ఆలపించడం మరో ఆకర్షణీయాంశం. సంగీత, సాహిత్య రంగాలకు చెందిన ఎంతో మంది ప్రముఖులు ఈ పుస్తకంలోని విశేషాంశాల గురించి ప్రశంసిస్తూ ముందు మాటల ను అందించారు. వారిలో టిటిడి భాగవత ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ ఎన్. సి. వి. నరసింహాచార్య, టిటిడి ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ కామిశెట్టి శ్రీనివాసులు, అన్నమాచార్య ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ డా॥ మేడసాని మోహన్, సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తి, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, పద్మభూషణ్, మహా మహోపాధ్యాయ నూకల చిన్నసత్యనారాయణ, ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ, ప్రొఫెసర్ డి. పశుపతి, ప్రొఫెసర్ ఎస్. ఆర్. జానకిరామన్, కళైమామణి డా॥ ప్రపంచం సీతారాం, 'వైణిక గాయక' పుదుక్కోటై ఆర్. కృష్ణమూర్తి వున్నారు. గోపావఝుల బాలసుబ్రహ్మణ్యశర్మ, వేదవ్యాస రంగభట్టర్, కె. అప్పణ్ణాచార్య, నాగరాజా చార్, జి.మైథిలి, పాలగుమ్మి విశ్వనాథం, పెమ్మరాజు సూర్యారావులు సంగీత, సాహిత్య పరమైన సవరణలు చేశారు. విజయవాడ ఆకాశవాణి కేంద్రం భక్తిరంజని కార్యక్రమంలో ఈ కృతులు క్రమం తప్పకుండా ప్రసార మవుతూ శ్రోతలను అలరిస్తున్నాయి.

**కృతుల వరుస క్రమం**

| **సంఖ్య** | **కృతి ప్రారంభం** | **రాగం** | **తాళం** |
|---|---|---|---|
| 1 | వరహనుమంతం | హంసధ్వని | ఆది |
| 2 | శ్రీ ఆంజనేయం | రామప్రియ | ఆది |
| 3 | వందనమయ్య | సుందరరంజని | ఆది |
| 4 | కరుణయా అవలోకయ | అభోగి | ఆది |
| 5 | బాలభానుప్రభా | పూర్ణచంద్రిక | ఝంపె |

| | | | |
|---|---|---|---|
| 6 | ఆంజనేయ నమోస్తుతే | చక్రవాకం | రూపకం |
| 7 | మహా హనుం | నాట | ఆది |
| 8 | ఆంజనేయం భజే | ఖరహరప్రియ | ఝంపె |
| 9 | అనిలకుమారం | శుద్ధసావేరి | ఆది |
| 10 | పవనకుమారేణ | చంద్రజ్యోతి | ఆది |
| 11 | అనిశం భజామ్యహం | వసంత | ఆది |
| 12 | పారిజాత సుమములచే | ధన్యాసి | రూపకం |
| 13 | శివాంశజ చింతితప్రద | శుద్ధధన్యాసి | ఆది |
| 14 | అదనదేనయ | లతాంగి | ఆది |
| 15 | పాహి పాహి | బిలహరి | ఆది |
| 16 | నీ సేవయే మాకు | కామవర్ధని | ఝంపె |
| 17 | మదిని నిలుపుమా | శ్రీరంజని | ఆది |
| 18 | అఖిల విదుని | సారమతి | రూపకం |
| 19 | నిత్యరూప | శ్రీరాగం | ఆది |
| 20 | శరణు శరణంటిచే | మోహన | ఆది |
| 21 | బ్రహ్మయై పరబ్రహ్మమైనాడు | కేదారగౌళ | ఆది |

**అనుబంధం**

| | | | |
|---|---|---|---|
| 22 | బ్రోవభారమని | హిందోళం | ఆది |

**మహా హనుం**

రాగం- నాట తాళం - ఆది

మూర్ఛన ఆరోహణ - స రి గ మ ప ద ని స (ప ని ప స) అవరోహణ - స ని ప మ గ మ రి స

36వ మేళకర్త చలనాట రాగ జన్యం.

**శుద్ధసాహిత్యం**

**పల్లవి**

మహా హనుం మనసా స్మరామి । మారుతాత్మజం మహొుగ్ర శౌర్యం ॥ మహా హనుం ॥

**అనుపల్లవి**

అహంకృతాసుర యమం హరీంద్రం। విహంగ వాహన వినుత వరిష్ఠం ॥ మహా హనుం ॥

**చరణం**

రామ నామ మధురపాన లోలం। సామ గాయక సార్వభౌమం।

కామ రూపం కరతల కుంభం। కామిత ఫలదం కృష్ణసన్నుతం ॥ మహా హనుం ॥

**విశేషాంశాలు**

దీక్షితార్ వారు నాట రాగంలో 'మహా గణపతిం' అంటూ ప్రారంభించినట్లే మహా హనుం మనసా స్మరామి అని కృతిని ప్రారంభించారు. ఆంజనేయస్వామి వారి నామావళిలోని 'హనుం' అనే నామాన్ని ప్రత్యేకంగా వాడారు. అలాగే కృతి రచన సంస్కృత శబ్ధాలతో నిండివుంది. హనుమంతుని శౌర్య ప్రతాపాలతో పాటు గుణవిశేషాలను పేర్కొన్నారు. చివరిలో కృష్ణసన్నుతం అంటూ స్వనామ ముద్రను ప్రకటించారు. యతి, ప్రాస నియమాలను చక్కగా పాటించారు. సంగీత విశేషాలను చూస్తే పల్లవి, చరణాలు మధ్యమ షడ్జంతో, అనుపల్లవి పంచమంతో ప్రారంభమవుతుంది. త్యాగయ్యలానే కృతి పూర్తిగా దైవత ప్రయోగం లేకుండా స్వరలిపి సమకూర్చారు. పల్లవి, అనుపల్లవి, చరణాలు సమగ్రహంలోనే ప్రారంభమవుతాయి. దీక్షితార్ని ఆదర్శంగా తీసుకుని ఈ కృతిలో ముక్తాయి స్వరాన్ని రచించారు. కృతిలోని ముక్తాయిస్వరంలో 3వ ఆవర్తనంలో పమగా, నిపమగా, సనిపమగా, రిసనిపమగా అనే శ్రోతోవహయతి క్రమం ఘనరాగ పంచరత్నంలో

ని 9వ చరణంలోని పమరీ, నిపమరీ, సనిపమరీ అనే విన్యాసాన్ని పోలి రంజకంగా వుంది. లక్ష్యంతో పాటు లక్షణ నియమాలను ఏమాత్రం మీరకుండా రచనను అందంగా మలిచిన తీరు ప్రశంసనీయం.

**పల్లవి**

1) సా సా ; సా ని సరి స రీ ; । ;గ మా ప మా। గ మ ప మ గ మ రి స ॥

మ హో . హ నుం . . . . . । . మ న సా . । స్మ . రా . . . మి . ॥

2) సా రి రి సాగ మ ప ని ప మపా ; । ; ప సని పా మ। మగ ప మగమ రి స ॥

మహో . . హ . నుం . . . . . । . మన . సా . । స్మ . రా . . . మి . ॥

3) సా రి రి సా గ మ ప ని ప మ పా నీ ।; స నీ పా మ । మ గ ప మ గ మ రి స॥

మ హో . . హ . నుం . . . . . । . మ న సా . । స్మ . రా . . . మి . ॥

సా రీ సా రీ గా మా పా; । సా పా ; మా । గ మ రి స రీ ; ॥

మా . రు తా . త్మ జం . । మ హో . గ్ర । శౌ . . . ర్యం . ॥

4) సా రి రి సా గ మ ప ని స రి సా రీ ।రి స ని ప స ని ప మ । ని ప మ ప మ గ మ రి॥

మహో . . హ . నుం . . . . . ।మ . న . సా . . . । స్మ . రా . . . మి . ॥

స రి స ని స రి గ మ గ మ ప ని సా ; । సా ని స రీ రీ । స ని ప మ గ మ రి స ॥

మా . . రు . . తా . . . త్మ . జం . । మ హో . . గ్ర । శౌ . . . ర్యం . . . ॥ మహో ॥

**అనుపల్లవి**

1) పా ప ప మ గ మా ప ని స ని ప మ పా । నీ పా ; పా । పా నీ సా ; ॥

అ హం . . . కృ తా . . . సు . ర । య మం . హ । రీం . ద్రం . ॥

2) ప మ రి స ని ని పా స ని ప ప మ గ మా । నీ పా ; గమ। ప ని ప ని సా ; ॥

అ . హం . . . కృ తా . . . సు . ర । య మం . హ . ।రీం . . . ద్రం . ॥

1) పా సా̇ ; సా̇ ని రి̇ స̇ ని పా మా ।పా స̇ ని పా మా। గ మ రి స రీ^^^; ॥

వి హం . గ వా . . . హ న । వి ను . త వ । రి . . . ష్టం . ॥

2) పా సా̇ ; సా̇ ని స̇ రి̇ స̇ రీ̇ రీ̇ । గమ̇ రి̇ రి̇ స̇ ని పమ । గ మ రి స రి రిసని̣॥

వి హం . గ వా . . . హ న । వి . ను . త . వ . । రి . . . ష్టం . . . ॥

**ముక్తాయి స్వరం**

స రీ ని̣ స రీ ఫ̣ ని̣ స రీ రి స ని̣ ఫ̣ । సా ; ; పా । మా రీ సా నీ̣ ॥

స రీ గ మ పా ప ని స రీ̇ రీ̇ స̇ ని ప । సా̇ , ప స̇ ని ప ని । ప ప మ గ మ రి స ని̣ ॥

సా ప మ గా ప మ గా ని ప మ గా స̇ । ని ప మ గా రి̇ స̇ ని । ప మ గా మ̇ రి̇ స̇ ని॥

ప ని - స̇ మ̇ రి̇ రి̇ స̇ ని సా̇ సా̇ ; ప స̇ । ని ని ప మ పా పా । ; స మ రి రి స ని̣ ॥ మహా హనుం ॥

**చరణం**

సా ; సా పా ; పా మా పా । నీ పా ; మా । గ మ రి స రీ^^^; ॥

రా . మ నా . మ మ ధు । ర పా . న । లో . . . లం . ॥

; సా ; మా మ గ గా మా మా । ; పా ; స̇ ని । ప మగమ పా ; ॥

. సా . మ గా . . య క । . సా . ర్వ . । భౌ . . . మం . ॥

; పా ; ప రి̇ స̇ ని ప ప మ గ మా । ; ని పా గ మా । ప ని ప ని సా̇ ;॥

. కా . మ . రూ . . . పం . . । . క ర త ల । కుం . . . భం . ॥

1) ; ,పా స̇ సా̇ ని స̇ రి̇ స̇ రీ̇ ; । ; , సా̇ ని ప మ । గ మ రి స రీ^^^; ॥

. . కా మి త ఫ . ల . దం . । . . కృ ష్ణ స . । . . న్ను . తం . ॥

2) ; ప స̇ ని స̇ రి̇ గ̇ మా̇ రి̇ స̇ ని ప రీ̇^^^ । ; స̇ రీ̇ <u>స̇ ని</u> ప మ । గ మ రి స రీ^^^; ॥

. కా . . . మి . త ఫ . ల . దం । . కృ . ష్ణ . స . । . . న్ను . తం . ॥

(ముక్తాయి స్వరం పాడి పల్లవి ఎత్తుకోవాలి)

**ముగింపు**

శాస్త్రీయ సంగీత శైలిలో సమున్నత ప్రతిభతో గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ గారు రచించిన శ్రీ ఆంజనేయ కృతిమణిమాలలోని కృతి రచనా విధానాన్ని పరిశీలిస్తే సంగీత, సాహిత్యాలకు సమపాళ్లలో ప్రాధాన్యత కల్పించినట్లు స్పష్టమవుతోంది. ఆయన సృష్టించిన కొత్త రాగం సుందరరంజనిలో కృతిని నేర్చుకోవడం ద్వారా మన కర్నాటక బాణీలోని విశిష్టతను అర్థం చేసుకోవచ్చు. ఆంజనేయస్వామి వారిపై శాస్త్రీయ బాణీలో కేవలం కొన్ని రచనలు మాత్రమే అందుబాటులో వున్నాయి. ఎన్నో విశేషాంశాలతో నిండివున్న ఈ పుస్తకంలోని కృతులను ప్రచారంలోకి తీసుకువస్తే ఆంజనేయస్వామి వారి కృతులు మరిన్ని జనబాహుళ్యంలోకి వెళ్లే అవకాశముంది.

**ఉపయుక్తగ్రంథసూచి**

1. శ్రీ ఆంజనేయ కృతి మణిమాల, జి. బాలకృష్ణప్రసాద్,1995, ఎల్. వి. గ్రాఫిక్స్, తిరుపతి.

2. అన్నమయ్య వర 'ప్రసాద్' - ఎన్. సి. శ్రీదేవి, 2008, రాజ్యలక్ష్మి ప్రింటర్స్ అండ్ బైండర్స్, విజయవాడ.